**01T(A)**

# TELUGU, Paper - I

*(First language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under* ***Part-A*** *on a separate answer book.*
2. *Write the answers to the questions under* ***Part-B*** *on the question paper itself in the space provided and attach it to the answer book of* ***Part-A****.*

---

## Part - A

***Time : 2 Hours***

***Marks : 35***

**I. అవగాహన – ప్రతిస్పందన (15 మార్కులు)**

1. క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థం వ్రాయండి. 5

అ) అనవుడు నల్లనవ్వి కములానన యిట్లను, లెస్సగాక, యో
మునివర! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థునికృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

ఆ) ఇల్లాలింటికి దీపమౌనగ హీహీయంచు మందుల్ మహా
భల్లూకాకృతి దోప నవ్వుదురు, దీవ్యద్వ్యోమగంగన్ జటా
వల్లిన్ నీవు ధరించుటన్ వినరొ, యెవ్వారైన మర్యాద వ
ర్థిల్లన్ కాంతల జూడకున్న హితమా? శ్రీలొంక రామేశ్వరా!

2. క్రింది పద్యాలలో **ఒకదానిని** పాదభంగం కాకుండా పూరించి, భావం వ్రాయండి. 5

అ) అనుచున్ జేపులు ........................................
........................................................
........................................................
............................... బంచె సోన్ దేవునిన్.

ఆ) దెసలను కొమ్మ ........................................
........................................................
........................................................
............................... సముత్సుకాకృతిన్.

3. క్రింది గద్య భాగాన్ని చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5

కొత్త సహస్రాబ్దంలోకీ, శతాబ్దంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో గడిచిన కాలాన్ని పరామర్శించుకోవడం, ఆ అనుభవాలను స్మరించుకోవడం, భవిష్యత్తు మీద ఒక అంచనాతో ఆశను పెంచుకోవడం ఎవరైనా సామాన్యంగా చేయాలనుకునే పనే. ఆ పనిని చేస్తూ ఈ శతాబ్దపు సామాజికాభివృద్ధిలో, సామాజిక మార్పులలో స్త్రీల భాగస్వామ్యాన్ని గురించి ఆలోచించినపుడు ఎన్నో విషయాలు మా ముందుకు వచ్చాయి. గడిచిన శతాబ్దాన్ని స్త్రీల శతాబ్దంగా చెప్పవచ్చనిపించింది. గత శతాబ్దపు చరిత్ర నిర్మాతలుగా వారిది తిరుగులేని స్థానమనిపించింది. ఐతే దీనిని సాధికారంగా, సోదాహరణంగా నిరూపించటానికి ఎంతో అధ్యయనమూ, మరెంతో సమయమూ పడుతుంది. ఆ పని చేయాలనుకుంటూనే ముందుగా ఈ శతాబ్దంలో భిన్న రంగాలలో, కీలక స్థానాలలో, కీలక సమయాలలో పని చేసి అక్కడ తమ ముద్ర వేసిన వంద మంది స్త్రీల ఫోటోలతో, వారి గురించిన ముఖ్య వివరాలతో ఒక పుస్తకం తీసుకు రావాలనుకున్నాం.

**ప్రశ్నలు :**

1. సహస్రాబ్దం అంటే ఎన్ని సంవత్సరాలు?
2. గడిచిన శతాబ్దాన్ని ఏరకమైనదని చెప్పవచ్చు?
3. రచయిత్రులు ఎంతమంది స్త్రీల ఫోటోలను, వారి వివరాలతో పుస్తకంగా తీసుకు రావాలనుకున్నారు?
4. శతాబ్దం అనేది ఏ సంధి పదము?
5. భవిష్యత్తు అనగా ఏ కాలాన్ని తెలియజేస్తుంది?

## II. స్వీయరచన (20 మార్కులు)

అ) క్రింది ప్రశ్నలకు **నాలుగైదు** వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి. 4×2=8

4. ధన్యుడు పాఠమును ఎవరు రచించారు? ఆయన గురించి వ్రాయండి.
5. బూర్గులవారు గొప్ప వాదనాపటిమ గలవారు. ఈ వాక్యాన్ని సమర్థిస్తూ వ్రాయండి.
6. 'గాలిలో దీపము పెట్టి దేవుడా నీ మహిమ' అనే సామెతను దాసు ఎందుకు అన్నాడు?
7. చిత్రగ్రీవం తండ్రి పక్షి గురించి వ్రాయండి.

ఆ) క్రింది వానిలో ప్రతి భాగంలో కనీసం **ఒక ప్రశ్నకు** పది లేక పన్నెండు వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి. 2×6=12

8. ''మాణిక్యవీణ'' కవిత ద్వారా కవి ఏమి చెప్పదలచుకున్నారో వివరించండి.

**లేదా**

నగరాన్ని రసాయనశాలగా, పద్మవ్యూహంగా వర్ణించడంలో నిజానిజాలను వ్రాయండి.

9. పల్లెలకు – పట్టణాలకు గల తేడాలను వ్రాయండి.

**లేదా**

చిత్రగ్రీవం జీవిత చరిత్ర గురించి మీ సొంతమాటల్లో వ్రాయండి.

**01T(B)**

# TELUGU, Paper - I

*(First language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

*Write the answers to the questions in this **Part-B** on the Question paper itself and attach it to the answer book of **Part-A**.*

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 15***

**సూచనలు :**

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు నిర్దేశించిన స్థలాల్లోనే రాయాలి.
2. పూర్తి చేసిన ప్రశ్నపత్రాన్ని **Part - A** సమాధాన పత్రంతో జతపరచండి.

**III. భాషాంశాలు (పదజాలం – వ్యాకరణం)**

క్రింది వానికి సరైన జవాబును గుర్తించి కుండలీకరణంలో వ్రాయండి. **10×1=10**

1. రోదసి లోకి దూసుకెళ్ళిన మరో గ్రహం ఏది? [ ]

(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి.)

(అ) పర్వతం

(ఆ) ఆకాశం

(ఇ) సముద్రం

(ఈ) అడవి

2. కుండలి – ఈ పదానికి నానార్థ పదాలు గుర్తించండి. [ ]

(అ) కాకి, కోకిల

(ఆ) ఎలుక, పిల్లి

(ఇ) పాము, నెమలి

(ఈ) కోతి, కోడి



P.T.O.

3. అతి వేగం <u>అత్యంత</u> ప్రమాదకరం. [ ]

(గీత గీసిన పదంలోని సంధిని గుర్తించండి.)

(అ) ఇత్వ సంధి

(ఆ) గుణ సంధి

(ఇ) వృద్ధి సంధి

(ఈ) యణాదేశ సంధి

4. పూరెమ్మ ను పంచరాదు. [ ]

(గీత గీసిన పదాన్ని విడదీయగా .....)

(అ) పూ + రెమ్మ

(ఆ) కొమ్మ + రెమ్మ

(ఇ) పూవు + రెమ్మ

(ఈ) రెమ్మ + పూవు

5. ఉదంకుడు <u>గురుదక్షిణ</u> ఇచ్చి వచ్చాడు. [ ]

(గీత గీసిన పదానికి విగ్రహ వాక్యాన్ని గుర్తించండి.)

(అ) గురువు కొరకు దక్షిణ

(ఆ) గురువు యొక్క దక్షిణ

(ఇ) గురువు తో దక్షిణ

(ఈ) గురువు యందు దక్షిణ

6. "అజ్ఞానమనెడు అంధకారమును పోగొట్టువాడు" అని వ్యుత్పత్త్యర్థము గల పదమేది? [ ]

(అ) తండ్రి

(ఆ) గురువు

(ఇ) బ్రహ్మ

(ఈ) శివుడు

7. లేమా! దనుజుల గెలువగ లేమా? [ ]

(ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించండి.)

(అ) యమకం

(ఆ) అంత్యానుప్రాసం

(ఇ) ఛేకానుప్రాసం

(ఈ) లాటానుప్రాసం

8. ఉత్పలమాల పద్యంలో యతి స్థానం ఏది? [ ]

(అ) 11వ అక్షరం

(ఆ) 14వ అక్షరం

(ఇ) 12వ అక్షరం

(ఈ) 10వ అక్షరం

9. భారతీయ <u>ధర్మం</u> సర్వోత్కృష్టమైనది. [ ]

(గీత గీసిన పదానికి వికృతి పదాన్ని గుర్తించండి.)

(అ) అధర్మం

(ఆ) దమ్మం

(ఇ) దమ్ము

(ఈ) దుమ్ము

10. ద్వంద్వ సమాసానికి ఉదాహరణ గుర్తించండి. [ ]

(అ) గంగానది

(ఆ) విద్యాధికులు

(ఇ) స్త్రీ పురుషులు

(ఈ) నాలుగు వేదాలు

**11.** అనవుడు నల్లనవ్వి కమలాసన యిట్లను, లెస్సగాక, యో. –

(ఈ పద్య పాదమునకు లఘువు, గురువులు గుర్తించి, అది ఏ పద్యపాదమో పేర్కొనండి.) **2**

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

**12.** దేవాలయ గోపురాలు ఆకాశాని కంటుతున్నాయి.

(ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి, దాని లక్షణం రాయండి.) **2**

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

**13.** 'పార్వతి శివుడి కోసం తపస్సు చేసింది. దానికి మెచ్చి రుద్రుడు ఆమెకు వరాల నిచ్చాడు. ముక్కంటికి, ఆమెకు వివాహం జరిగింది.'

(ఈ వాక్యాలలోని పర్యాయపదాలు గుర్తించి వ్రాయండి.) **1**

..............................................................................................................................